క్లుప్తంగా

21న జాతీయ శతాధిక కవి సమ్మేళనం

టేకులపల్లి: శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈనెల 21న హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో జాతీయ శతాధిక కవి సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సభ్యుడు చంద్ర వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశ్రీ కళా వేదిక చైర్మన్, బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో, కళా వేదిక అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి సారధ్యంలో ఈ ఉత్సవం జరుగుతుందని తెలిపారు. కవులు, రచయితలు, కళాకారులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు.

షర్మిల నియామకంపై హర్షం

సుజాతనగర్: కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల నియామకంపై టీపీసీసీ సభ్యుడు నాగా సీతారాములు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలి పదవి మహిళలకు ఇవ్వలేదని, ఇప్పుడు షర్మిలకు ఇవ్వడంపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ఆయన ఓ ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

28 వరకు ఆలయం బంద్

కొత్తగూడెంటౌన్: ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నందున బుధవారం నుంచి 28వ తేదీ వరకు ఆలయంలోకి ప్రవేశం లేదని కొత్తగూడెం గణేష్ టెంపుల్ ఈఓ కె.సులోచన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయంలో స్వామివారికి నిత్యకైంకర్యములు యథావిధిగా నిర్వహించబడతాయని, పరోక్ష సేవలకు 9908008860, 9291418261 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

పోస్ట్ మాస్టర్‌కు సన్మానం



కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

కొత్తగూడెంఅర్బన్: ప్రమోషన్‌పై ములకలపల్లి సబ్ పోస్టాఫీస్‌కు బదిలీ అయిన కొత్తగూడెం ప్రధాన పోస్టాఫీస్ పోస్టుమాస్టర్ వాసంశెట్టి కిరణ్‌కుమార్‌ను మంగళవారం కార్యాలయంలో ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా తపాల ఉద్యోగులు మాట్లాడుతూ.. కిరణ్‌కుమార్ అందరితో కలివిడిగా ఉంటూ, ఏ సమస్య వచ్చిన పరిష్కరించే విధంగా అందరితో కలిసి పని చేసేవారని తెలిపారు. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలు తనకు సహకరించిన ప్రతీ ఉద్యోగికి, డిపాజిటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

యువత క్రీడల్లో ప్రతిభ చూపాలి



బహుమతులు అందజేస్తున్న కొత్వాల

పాల్వంచరూరల్: గ్రామీణ యువత క్రీడల్లో ప్రతిభ చూపాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కిన్నెరసానిలో సంక్రాంతి సందర్భంగా వజ్జ వెంకటేశ్వర్లు, తాటి సమ్మయ్య జ్ఞాపకార్థం కొమరం భీమ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మంగళవారం ముగింపు సందర్భంగా కొత్వాల పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొర్ర వీరకుమారి, జాలె జానికిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కల్తీ చెంచయ్య, ఆదినారాయణ, బి.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ నిర్వహణ అస్తవ్యస్తం



వెలగని లైట్లు

సుజాతనగర్: మండల కేంద్రం సుజాతనగర్‌కు కొత్త సొగసు తెచ్చిన సెంట్రల్ లైటింగ్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సీడీపీ నిధులు రూ.38 కోట్ల వ్యయంతో 1.4 కిలోమీటర్ల మేర 27 మీటర్లకు ఒక స్తంభం చొప్పున మొత్తం 27 స్తంభాలను ఏర్పాటు చేశారు. సుమారు 5 నెలల క్రితం సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. పట్టుమని ఏడాది కాకుండానే పలుచోట్ల లైట్లు వెలగడం లేదు. ప్రధాన రహదారిపై రాత్రిపూట చీకటిమయంగా ఉంటోంది. దీనిని ఎవరైనా పట్టించుకోకపోవడంతో మండల కేంద్రం కళావిహీనంగా మారింది. సెంట్రల్ లైటింగ్‌తో వచ్చిన కొత్త వెలుగులు మసకబారడంతో ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లైట్లు వెలిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

మక్క సాగుపై రైతుల మక్కువ

జూలూరుపాడు: ఈ ఏడాది యాసంగిలో రైతులు మొక్కజొన్న సాగుపై ఆసక్తి చూపుతున్నారు. జూలూరుపాడు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ఇప్పటికే 500 ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేయగా.. మరో వెయ్యి ఎకరాలకు పెరిగే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారుల అంచనా. ఈ ఏడాది అధిక వర్షాలు, వరుస తుఫాన్లు కారణంగా పత్తి, మిర్చి పంటలు దెబ్బతినడంతో రైతులు నష్టపోయారు. పత్తి పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయి ఎకరానికి 5 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. అదేవిధంగా మిర్చి పంటకు తెగుళ్లు సోకడంతో పలు గ్రామాల్లోని రైతులకు నష్టాన్ని మిగిల్చింది. దీంతో రైతులు పత్తి, మిర్చి పంటలను తొలగించి మొక్కజొన్న పంట సాగు చేశారు. దీంతో ఎన్నడూలేని విధంగా ఈ యాసంగిలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం మూడు రెట్లు పెరగనుంది. గత ఏడాది యాసంగిలో 300 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయగా ఈ ఏడాది ఇప్పటికే సుమారు 500 ఎకరాల్లో సాగు కాగా మరో 500 ఎకరాల్లో సాగు చేసేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. పలు విత్తన కంపెనీలు కూడా మొక్కజొన్న సాగును ప్రోత్సహిస్తున్నాయి. విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతోపాటు, పెట్టుబడి కోసం రూ.10–20 వేలు రైతులకు ఇస్తుండటంతో మొక్కజొన్న సాగుపై రైతులు మొగ్గు చూపుతున్నారు. దీంతో మొక్కజొన్న సాగు గణనీయంగా పెరగనుంది. మొక్కజొన్న సాగుకు ఎకరానికి రూ.20 నుంచి 25 వేలు పెట్టుబడి అవుతున్నట్లు రైతులు చెపుతున్నారు. 100–120 రోజుల్లో పంట చేతికి వస్తుందని, ఎకరానికి 30 – 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందంటున్నారు. వానాకాలం సీజన్ కలిసి రాకపోయిన యాసంగిలో కలిసి రాకపోతుందా అనే ఆశతో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు.



వెంగన్నపాలెంలో మొక్కజొన్న తోట



లాభసాటిగా ఉంటుంది..



ఈ ఏడాది ఎకరం రూ.25 వేలు చొప్పన రెండున్నర ఎకరాలకు కౌలుకు చెల్లించి, పత్తి సాగు చేస్తే నష్టమొచ్చింది. పత్తిని తొలగించి ఇప్పుడు మొక్కజొన్న సాగు చేశాను. పత్తి, మిర్చి పంటల కంటే మొక్కజొన్న పంట సాగు లాభసాటిగా ఉంది. ఆరేళ్లుగా యాసంగిలో మొక్కజొన్న సాగు చేస్తున్నాం.

– పొర్లపల్లి నరేష్ రైతు, వెంగన్నపాలెం

12ఎకరాల్లో సాగు చేసినం..



ఈ ఏడాది 16 ఎకరాలు రూ.3 లక్షల కౌలు చెల్లించి తీసుకున్నాం. 12 ఎకరాల్లో పత్తి, 4 ఎకరాల్లో మిరప పంట సాగు చేశాను. తుఫాన్ కారణంగా మొత్తం దెబ్బతిన్నది. తొలగించి మొక్కజొన్న పంట సాగు చేశాము. ఓ విత్తన కంపెనీ వారు విత్తనాలు, ఎకరానికి రూ.20 వేలు పెట్టుబడి ఇచ్చారు.

– మాళోత్ రాందాస్ నాయక్ రైతు, జూలూరుపాడు

పెరిగిన మొక్కజొన్న సాగు



యాసంగిలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరగనుంది. లాభదాయకంగా ఉండటంతో రైతులు మొగ్గు చూపుతున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వస్తుంది. యాసంగిలో మొక్కజొన్నతోపాటు వరి, మినుము, పెసర, జొన్న, కూరగాయలు సాగు కూడా రైతులు చేస్తున్నారు.

– ఎస్ రఘుదీపిక, ఏఓ జూలూరుపాడు

జైపాల్‌రెడ్డి పేరుతో అవార్డు ఇవ్వండి



కేక్ కట్ చేస్తున్న నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): దివ్యాంగుడైనప్పటికీ రాజకీయంలో అంచెలంచెలుగా ఎదుగుతూ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నిక కావడంతోపాటు ఉత్తమ పార్లమెంట్ సభ్యుడిగా అవార్డు అందుకున్న మచ్చలేని మహానాయకుడు జైపాల్‌రెడ్డి అని టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండపనేని సతీష్ అన్నారు. జైపాల్‌రెడ్డి 69వ జయంతిని సందర్భంగా సంఘ కార్యాలయంలో మంగళవారం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావానికి కృషి చేశారన్నారు. దివ్యాంగ దినోత్సవం రోజున ఆయన పేరిట అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో మాలోత్ జగ్గుదాస్, రాము, వస్య, రమణయ్య, లింగయ్య, కాటి నాగేశ్వరరావు, మేడి ప్రవీణ్‌కుమార్, చాంద్‌పాషా, కళబాబు, నరసయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీజేఎస్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తగూడెంఅర్బన్: ఈనెల 21న హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ జన సమితి రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం అన్నారు. మంగళవారం సదస్సు వాల్ పోస్టర్లను బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. ఆంధ్ర, తెలంగాణలను ప్రత్యేక ప్రత్యేక రాష్ట్రాలుగా విభజన చేసిన సమయంలో తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ఇచ్చిన హామీలను పదేళ్లుగా ఏ ఒక్కటీ అమలు చేయకుండా తెలంగాణపై వివక్ష చూపుతున్నారని విమర్శించారు. విభజన హామీల అమలు కోసం తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ను ఓడించి నియంతను గద్దెదించిన ప్రజలకు జేజేలు పలుకుతూ కేంద్రప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయించుకోవడానికి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ప్రజలందరూ కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే నబీ సాహెబ్, బరకడి దేవదానం, కరుణారెడ్డి, వల్లాల భరత్, మాటేటి అన్వేష్, ఎండీ తాహిర్, దుర్గాప్రసాద్, వినయ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎండీసీని విస్తరించండి




కేంద్రమంత్రి వర్మకు వినతిపత్రం అందిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

పాల్వంచ: పాల్వంచలోని ఎన్‌ఎండీసీ కర్మాగారాన్ని విస్తరించాలని ఈశాన్య ప్రాంత అభివృద్ధి, సహకార సహాయ కేంద్ర మంత్రి బీఐ వర్మను ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు బాలు, జనరల్ సెక్రటరీ కోటేశ్వరరావు కోరారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం గ్రామంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వర్మను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇక్కడ అన్ని వనరులు పుష్కలంగా ఉన్నాయని, సంస్థను విస్తరించడం వల్ల అనేక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

కేంద్రమంత్రికి సన్మానం

టేకులపల్లి: కేంద్ర మంత్రి బీఎల్ వర్మ మంగళవారం టేకులపల్లి మండలంలో పర్యటించారు. ఈ మేరకు లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురంలో బేతంపూడి సొసైటీ సీఈఓ పొన్నోజు ప్రేమాచారి, స్టాఫ్ అసిస్టెంట్ కందుల వెంకటేశ్వర్లు, బి.హుస్సేన్‌లు మంత్రిని ఘనంగా సన్మానించారు.

21న శ్రీరామ రథయాత్ర



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

పాల్వంచ: ఈనెల 22న అయోధ్యలో శ్రీసీతారామ చంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరుతూ 21న పాల్వంచలో నిర్వహించనున్న శ్రీరామ రథయాత్రను విజయవంతం చేయాలని యాత్ర కార్యనిర్వాహకులు వేణు, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు అన్నారు. మంగళవారం స్థానిక భజన మందిర రామాలయంలో ప్రతిష్ఠ వాల్ పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజ్, పాల్వంచ డీఎస్పీ వెంకటేశ్‌లను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రథయాత్ర మధ్యాహ్నం 1గంటకు అల్లూరి సెంటర్ నుంచి ప్రారంభం అవుతుందని, శ్రీ రామసేన సేవా వామిని సేవాదళ్‌చే ఊరేగింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో గోదా కల్యాణం, కోలాటం, భరత నాట్యం, అభిషేకాలు, కుంకుమ పూజలు వేద పండితులు గోపాలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాశ్, ఆరుట్ల లక్ష్మణ్, నాగేశ్వరరావు, దయాకర్, చెరుకూరి పార్వతి, శ్రీలక్ష్మి, శైలజ, దారం శ్రీనివాసరావు, సంపత్ కుమార్ ఆచార్యులు, బచ్చు శ్రీనివాస్, కిశోర్, బుడగం రవికుమార్, ఆనంద్, పార్థసారధి పాల్గొన్నారు.

అక్షింతలు పంపిణీ...

పాల్వంచరూరల్: మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో మంగళవారం విశ్వహిందూ పరిషత్ అధ్వర్యంలో 500 మందికి అయోధ్య శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే కూనంనేనికి సన్మానం



కొత్తగూడెంరూరల్: ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మద్దెల శివకుమార్

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దెల శివకుమార్ మంగళవారం సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్‌కే సాబీర్‌పాషా, అందెల ఆనందరావు, మద్దెల శివకుమార్, శ్రీనివాస్, అల్లి శంకర్, తాండూర్ దనరాజ్, క్రాంతి, సుబాష్ చంద్రబోస్, సుదాకర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ..

కొత్తగూడెంఅర్బన్: నాయీ బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆర్గనైజేషన్ వారి క్యాలెండర్లను మంగళవారం కొత్తగూడెంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్గనైజేషన్ వారు మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో తూముల శ్రీనివాస్, కురిమిళ్ల శంకర్, తూముల సదానందం, కురిమిళ్ల వెంకన్న, దుర్గయ్య, శాంతిరాం, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైటీపీఎస్ నుంచి కేటీపీఎస్‌కు బదిలీ చేయాలి



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడుతున్న నాయకులు

పాల్వంచ: నల్గొండ జిల్లా దామరచర్ల వైటీపీఎస్ కర్మాగారంలో పనిచేస్తున్న 148 మంది ఫస్ట్ గ్రేడ్ ఫోర్‌మెన్‌లను పాల్వంచ కేటీపీఎస్‌కు బదిలీ చేయాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(1104) ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జిల్లా మధిరలోని క్యాంప్ ఆఫీస్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సీతారంరెడ్డి, జెన్‌కో సెక్రటరీ కేశబోయిన కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈపీఎఫ్‌ను జీపీఎఫ్‌గా మార్చి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఆర్టిజన్ కార్మికులను సమాన ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో జెన్‌కో వైస్ ప్రెసిడెంట్ కటుకూరి రమేష్, ఆర్.సత్యనారాయణ, గంట కొండలరావు, ఎస్సీ, ఎస్టీ నాయకులు తిప్పారపు రమేష్, పన్నాలాల్, మల్లికార్జున్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతర సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

సుజాతనగర్: నాయీబ్రాహ్మణుల ఉద్యోగస్తులు, వృత్తిదారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ సంఘం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో సోమవారం సుజాతనగర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 55 ఏళ్లు నిండిన ప్రతీ నాయీబ్రాహ్మణుడికి పింఛను ఇవ్వాలని, నాయీబ్రాహ్మణుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు అందించాలని, దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులను నాలుగో తరగతి ఉద్యోగస్తులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యలమందలి కృష్ణప్రసాద్, లింగంపల్లి దయానంద్, జంపాల యాకయ్య, ఆగుర్తి సురేష్, మల్లెల నరసింహరావు, తూము శ్రీనివాస్, సదానందం, కె.శంకర్, ఉబ్బనపల్లి కాశయ్య, జంపాల వెంకట హనుమంతు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీపీపై అవిశ్వాసం

టేకులపల్లి: బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన టేకులపల్లి ఎంపీపీ భూక్యా రాధపై 11 మంది అసంతృప్త ఎంపీటీసీలు కలెక్టర్, ఆర్డీఓలకు, ఎంపీడీఓ, ఎంపీఓలకు అవిశ్వాసంపై లేఖలు అందజేశారు. ఈ మేరకు బుధవారం అవిశ్వాసానికి సమావేశం ఏర్పాటు చేశారు. కొత్తగూడెం ఆర్డీఓ సమక్షంలో ఈ సమావేశం జరగనుంది. మండలంలోని ఐదుగురు ఎంపీటీసీలు ఎంపీపీ స్థానం కోసం పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

24నుంచి భూముల సర్వే

ఇల్లెందురూరల్: ఈనెల 24వ తేదీ నుంచి మామిడిగుండాల గ్రామపంచాయతీలోని 130 సర్వే నంబర్‌లో భూముల ఎంజాయ్‌మెంట్ సర్వే ప్రారంభిస్తున్నట్లు తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. తహసీల్‌లో మంగళవారం మాట్లాడుతూ.. మామిడిగుండాల పరిధిలోని 130 సర్వే నంబర్‌లో సాగులో ఉన్న భూములకు హద్దులు నిర్ధారించి పట్టాలు పంపిణీ చేసేందుకు సర్వే చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటికే పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులో సర్వే వివరాలతో నోటీసులు అంటించామని తెలిపారు.

కోలాట బృందానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న లేళ్ల వెంకటరెడ్డి

జూలూరుపాడు: పాపకొల్లు శ్రీభవానీ కోలాట బృందం సభ్యులకు యూనిఫాంకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి సోమవారం రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇదే గ్రామానికి చెందిన నిమ్మటూరి పున్నమయ్య, బానోత్ మోతీలకు ఆర్థిక సాయం అందజేశారు. అంతకముందు సంక్రాంతి పర్వదినం సందర్భంగా పాపకొల్లు శ్రీ ఉమాసోమలింగేశ్వరాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పాపకొల్లు, వెంగన్నపాలెం ఎంపీటీసీలు బానోత్ స్వాతి, దుద్దుకూరి మధుసూదన్‌రావు, బానోత్ నవీన్ రాథోడ్, నర్వనేని పుల్లారావు, మద్దిశెట్టి వంశీ, ధర్మరాజుల వెంకటనారాయణ, చౌడం రామకృష్ణ, భూక్యా అమ్మ, అరెగల నరసింహారావు, పాలెపు భద్రయ్య, పూరేటి తిరుపతిరావు, గుగులోత్ శ్రీనివాసరావు, భూక్యా చందా, నిమ్మటూరి ముత్తయ్య, అజ్మీర రాంబాబు, ముళ్లపాటి అప్పారావు, నునావత్ రాందాస్, శ్రీ భవానీ కోలాట బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఇల్లెందు: ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ



టేకులపల్లి కాలనీ తండాలో ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

ఇల్లెందు: సంక్రాంతి పండుగ సందర్భంగా వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేశారు. మెయిన్‌రోడ్, ఆంబజార్, కళాసీబస్తీ, కొత్త బస్టాండ్, గవర్నమెంట్ ఆస్పత్రి ఏరియాలో ఇంటింటికి వెళ్లి ముగ్గులను పరిశీలించి, విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు పుల్లూరి సతీశ్‌కుమార్, మార్గదర్శిని విద్యాసంస్థల డైరెక్టర్ అర్వపల్లి రాధాకృష్ణ, క్లబ్ ప్రధాన కార్యదర్శి ఝెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, వ్యాసాని జనార్ధన్, తాటిపల్లి సుబ్బారావు, రామిడి శంకర్, చంద్రుపట్ల వెంకట రోశయ్య, జోన్నల ఉపేంద్ర నాథ్, కండే రమేష్, గండు సురేష్,బోనగిరి రమేష్, పీఆర్‌ఓ నరేంద్రుల అనుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

సీపీఎం అనుబంధ ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, ఆవాజ్, కేవీపీఎస్‌ల ఆధ్వర్యంలో లాల్ మహ్మద్ నగర్, 21ఫిట్ ఏరియాలో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. సీపీఎం మండల కార్యదర్శి అబ్దుల్ నబీ, కృష్ణ, మోహన్‌రావు, శ్రీను, సుల్తానా, పద్మ, భాగ్యలక్ష్మి, సమ్మక్క, రోజా, లక్ష్మి పాల్గొన్నారు.

టేకులపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో భోగి, సంక్రాంతి, కనుమ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇంటి ముంగిళ్లలో రంగురంగుల ముగ్గులతో మహిళలు సందడి చేశారు. పిండివంటలు ఘుమఘుమలాడాయి. యువకులు గాలిపటాలు ఎగురవేశారు.

ఇల్లెందురూరల్: సంక్రాంతి సందర్భంగా మామిడిగూడెం గ్రామంలో మహిళలకు, చిన్నారులకు సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, కుర్చీ ఆట, చిన్నారులకు పరుగు పందెం, స్పూన్ ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ర్యక్రమంలో సర్పంచ్ తాటి మౌనిక, ఉపసర్పంచ్ తోకల ప్రసూన, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జూలూరుపాడు: మండలంలోని ప్రజలు సోమవారం మకర సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతులు తెల్లవారుజామున నిద్ర లేచి ఇంటి వాకిళ్లను శుభ్రం చేసి, గొబ్బెమ్మలు పెట్టి పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు.

సుజాతనగర్: మండల వ్యాప్తంగా సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు వివిధ రకాల పండివంటలను చేశారు. వాకిళ్లలో రంగురంగుల ముగ్గులను వేసి అందంగా తీర్చిదిద్దారు. పలువురు పశువులపై కుంకుమ, పసుపు చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఇల్లెందు: గాలి పటాలు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు



జూలూరుపాడు: వెంగన్నపాలెం శ్రీ సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



టేకులపల్లి: బోడులో ముగ్గు వేస్తున్న యువతి





ఇల్లెందు: విజేతలకు బహుమతులు అందజేత, ఇల్లెందురూరల్: పోటీలో ముగ్గులు వేస్తున్న మహిళలు